



# భావితరాల కోసం భూగర్భ జలాలు పరిరక్షిద్దాం



మాట్లాడుతున్న పి.లక్ష్మీనారాయణ

ఉయ్యూరు, మార్చి 16: భవిష్యత్ తరాలకోసం భూగర్భ జలాలను కాపాడుకోవలసిన అవసరం ఉందని బ్లూఎనర్జీ బిల్డ్ డైరెక్టర్ పి.లక్ష్మీనారాయణ అన్నారు. ఏజీఅండ్ఎస్‌జీఎస్ కళాశాల కెరీర్ గైడెన్స్ అండ్ ప్లేస్‌మెంట్ సర్వీస్‌సెల్, ఐక్యూఏసీ సంయుక్త ఆధ్వర్యంలో నీటి ప్రాధాన్యం, భూగర్భ జలాల పరిరక్షణ, నీటిలో మలినాల తొలగింపుపై సోమవారం సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా విచ్చేశారు. భూగర్భజలాలను పెంపొందించడం, భూగర్భ జలాల లభ్యత, ప్రస్తుత పరిస్థితులు, భవిష్యత్ పరిణామాలపై ఆయన వివరించారు. తాగేందుకు ఎలాంటి నీటిని వినియోగించాలి, వ్యవసాయ అవసరాలకు నీటిని వినియోగించే విధానాలు, పరిశ్రమల నుంచి వచ్చే వృథా జలాల రీసైక్లింగ్‌పై ఆయన అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ డి.బాలకృష్ణ, ప్రత్యేక అధికారి సత్యనారాయణ, కెరీర్ గైడెన్స్ అండ్ ప్లేస్‌మెంట్ సర్వీస్ సెల్ కన్వీనర్ వి.శ్రీరామ్ పాల్గొన్నారు.